रजिस्ट्री सं. डी - २२१
Registered No. D-221
రిజిస్ట్రీ సంఖ్య డి - 221

Price : Rs. : 40.00 Paise
మూల్యము : రూ. 40.00 పైసలు

सत्यमेव जयते

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

असाधारण
**EXTRAORDINARY**
అసాధారణ

भाग XVI अनुभाग 1
**Part XVI Section 1**
భాగము XVI అనుభాగము 1

प्राधिकार से प्रकाशित
**PUBLISHED BY AUTHORITY**
ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది

| | | | | | |
|---|---|---|---|---|---|
| सं. १ | नई दिल्ली | सोमवार | २३ आगस्ठ, २००४ | ७ निजा स्रावण | खंण्ड १३ |
| No. 1 | New Delhi | Monday | 23rd August, 2004 | 7 Nija Sravan | Vol. 13 |
| సంఖ్య 1 | న్యూఢిల్లీ | సోమవారము | 23 ఆగస్టు 2004 | 7 నిజ శ్రావణం | సంపుటము 13 |


## MINISTRY OF LAW AND JUSTICE

## LEGISLATIVE DEPARTMENT

**New Delhi, 26th August, 2002 / 3rd Sravana 1924 Saka**

**New Delhi, 1st April, 2003 / 30th Phalguna 1925 Saka**

The Translations in Telugu of the following namely :-

(1) The Provisions of the Panchayats (Extension to the Scheduled Areas) Act, 1996 (Act 40 of 1996); (2) The Powers of Attorney Act, 1882 (Act 7 of 1882); (3) The working Journalists (Fixation of Rates of Wages) Act, 1958 (Act 29 of 1958); (4) The Industrial Employment (Standing Orders) Act, 1946 (Act 20 of 1946); (5) The Seeds Act, 1966 (Act 54 of 1966) and (6) The Wild Birds and Animals Protection Act, 1912 (Act 8 of 1912) are hereby published under the authority of the President and shall be deemed to be the Authoritative Texts thereof in Telugu under Clause (a) of Section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973 (Act 50 of 1973).

# శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వ శాఖ
## (శాసన నిర్మాణ విభాగము)

ఈ క్రింది చట్టములు, అనగా :-

(1) పంచాయతీల నిబంధనల (అనుసూచిత ప్రాంతములకు విస్తరణ) చట్టము, 1996 (1996 లోని 40 వ చట్టము); (2) ముఖ్తార్‌నామా చట్టము, 1882 (1882 లోని 7వ చట్టము); (3) వర్కింగు జర్నలిస్టుల (వేతన రేట్ల నియతీకరణ) చట్టము, 1958 (1958 లోని 29వ చట్టము); (4) పారిశ్రామిక ఉద్యోగ (స్థాయీ ఉత్తరువుల) చట్టము, 1946 (1946 లోని 20వ చట్టము); (5) విత్తనముల చట్టము, 1966 (1966 లోని 54వ చట్టము) మరియు (6) వన్య పక్షులు మరియు జంతువుల సంరక్షణ చట్టము, 1912 (1912 లోని 8వ చట్టము) ల యొక్క తెలుగు అనువాదములను రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందు మూలముగా ప్రచురించడమైనది. ఈ అనువాదములను ఆ చట్టములకు, ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973 లోని 50 వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఏ) క్రింద, ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు, భావించవలెను.

# *వర్కింగు జర్నలిస్టుల (వేతన రేట్ల నియతీకరణ) చట్టము, 1958

(1958 లోని 29వ చట్టము)

(16 సెప్టెంబరు, 1958)

వర్కింగు జర్నలిస్టుల విషయములో వేతన రేట్లను నియతము చేయుటకును అందుకు సంబంధించిన విషయముల కొరకును నిబంధనలు చేయుటకైన చట్టము

భారత గణరాజ్యము యొక్క తొమ్మిదవ సంవత్సరములో పార్లమెంటుచే ఈ క్రింది విధముగ శాసనము చేయడమైనది:-

1. ఈ చట్టమును *వర్కింగు జర్నలిస్టుల (వేతన రేట్ల నియతీకరణ) చట్టము, 1958 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము.

2. ఈ చట్టములో, సందర్భమునుబట్టి అర్థము వేరుగా ఉన్ననే తప్ప,-- నిర్వచనములు.

(ఎ) "కమిటీ" అనగా 3వ పరిచ్ఛేదము క్రింద ఏర్పాటు చేయబడిన కమిటీ అని అర్థము;

(బి) "విహిత" అనగా ఈ చట్టము క్రింది నియమముల ద్వారా విహితపరచ బడిన అని అర్థము;

(సి) "వేతన బోర్డు" అనగా భారత ప్రభుత్వ శ్రమ మంత్రిత్వ విభాగము యొక్క 1956 మే 2వ తేదీగల అధిసూచన సంఖ్య ఎస్.ఆర్.ఓ. 1075 ద్వారా *వర్కింగు జర్నలిస్టుల చట్టము క్రింద ఏర్పాటు చేయబడిన వేతన బోర్డు అని అర్థము;

(డి) "వేతన బోర్డు నిర్ణయము" అనగా 1957 మే 11వ తేదీగల భారత ప్రభుత్వ అసాధారణ రాజపత్రము, భాగము-II అనుభాగము 3 లో ప్రచురించ బడిన వేతన బోర్డు యొక్క నిర్ణయము అని అర్థము;

(ఇ) "వేతనము" అనగా పారిశ్రామిక వివాదముల చట్టము, 1947లో నిర్వచింపబడినట్లుగ వేతనము అని అర్థము;

(ఎఫ్) *"వర్కింగు జర్నలిస్టుల చట్టము" అనగా వర్కింగు జర్నలిస్టుల (సేవా షరతులు) మరియు వివిధ నిబంధనల చట్టము, 1955 అని అర్థము;

(జి) ఈ చట్టములో వాడబడియుండి నిర్వచింపబడక, *వర్కింగు జర్నలిస్టుల చట్టములో నిర్వచింపబడిన పదములు, పదబంధములు, ఆ చట్టములో ఆయా పదములకు ఒసగబడిన అర్థమునే కలిగియుండును.

3. (1) వేతన బోర్డు నిర్ణయమునకు సంబంధించి సర్వోన్నత న్యాయ స్థానము ఇచ్చినట్టి 1958 మార్చి 19వ తేదీగల తీర్పు దృష్ట్యా మరియు సంబద్ధమైన ఇతర పరిస్థితులన్నింటి దృష్ట్యా వర్కింగు జర్నలిస్టుల విషయమున కమిటీ ఏర్పాటు.

---

*శ్రమజీవి పాత్రికేయులు

వేతన రేట్లను నియతము చేయుటకు కేంద్ర ప్రభుత్వమునకు వీలుకలిగించు నిమిత్తము కేంద్ర ప్రభుత్వము రాజపత్రములో అధిసూచన ద్వారా ఈ క్రింది వ్యక్తులతో కూడిన ఒక కమిటీని ఏర్పాటు చేయవలెను, వారెవరనగా:-

(i) కేంద్ర ప్రభుత్వము నామనిర్దేశము చేసినట్టియు, సంయుక్త కార్యదర్శి కంటె తక్కువ హోదాకానట్టియు న్యాయమంత్రిత్వ విభాగమునకు చెందిన ఒక అధికారి; ఆ అధికారి కమిటీకి ఛైర్మన్‌గా ఉండవలెను;

(ii) అంతరంగిక వ్యవహారాలు, శ్రమ మరియు ఉద్యోగ, సమాచార మరియు ప్రసార మంత్రిత్వ విభాగములలో ఒక్కొక్కదానికి చెందిన అధికారుల నుండి కేంద్ర ప్రభుత్వము నామనిర్దేశము చేసినట్టి వ్యక్తులు ముగ్గురు;

(iii) కేంద్ర ప్రభుత్వము నామనిర్దేశము చేసినట్టి ఒక చార్టర్డు అకౌంటెంటు.

(2) ఏదేని కారణము వలన కమిటీ ఛైర్మన్ లేదా ఇతర సభ్యుని పదవిలో (తాత్కాలిక గైరుహాజరు కారణముగ ఏర్పడిన ఖాళీకానట్టి ఇతర) ఖాళీ ఏదేని ఏర్పడినచో, కేంద్ర ప్రభుత్వము ఆ ఖాళీని పూరించుటకు ఉపపరిచ్ఛేదము (1) యొక్క నిబంధనల ననుసరించి మరొక వ్యక్తిని నియమించవచ్చును, మరియు ఆ కమిటీ సమక్షమునగల పరిశీలన, ఆ ఖాళీ ఏర్పడినపుడు ఏ దశలో ఉండినదో ఆ దశ నుండి కొనసాగించవచ్చును.

(3) కేంద్ర ప్రభుత్వము, ఆ కమిటీకి ఒక కార్యదర్శిని నియమించవచ్చును, మరియు ఆ కమిటీకి ఆవశ్యకమగునట్టి ఇతర సిబ్బందిని కూడ సమకూర్చవచ్చును.

(4) కార్యదర్శి తనకు కమిటీగాని, దాని ఛైర్మనుగాని అప్పగించునట్టి లేక ప్రత్యాయోజనము చేయునట్టి గుమాస్తా పనికి సంబంధించిన లేక ఇతర స్వభావము గల కృత్యములను నిర్వర్తించవలెను.

కమిటీ కృత్యములు.

4. (1) వేతన బోర్డు నిర్ణయము గూర్చియు *వర్కింగు జర్నలిస్టుల విషయమున ఈ చట్టము క్రింద నియతము చేయబడదగు వేతన రేట్లను గూర్చియు, వారు సబబని తలచునట్టి విన్నపము చేసికొనవలసినదని కమిటీ, సబబని తలచునట్టి రీతిగా నోటీసును ప్రచురించుట ద్వారా, వార్తాపత్రిక స్థాపనలను, వర్కింగు జర్నలిస్టులను, మరియు వేతన బోర్డు నిర్ణయములో హితము కలిగియున్న ఇతర వ్యక్తులను అపేక్షించవలెను.

(2) అట్టి ప్రతియొక విన్నపము లిఖితపూర్వకముగ ఉండవలెను, మరియు అది ముప్పది దినములకు మించకుండ కమిటీ నోటీసులో నిర్దిష్టపరచినట్టి కాలావధి లోపల చేయబడవలెను మరియు ఈ క్రింది విషయములను అట్టి విన్నపములో తెలుపవలెను, అవేవనగా:-

(ఎ) వేతన బోర్డు నిర్ణయమునకు ఏదేని ఆక్షేపణ ఉన్నచో, అట్టి ఆక్షేపణకుగల నిర్దిష్ట కారణములు;

(బి) చెల్లించుటకు నియామకునకు గల సోమత, లేక విన్నపము చేయు వ్యక్తికి తన విన్నపము విషయమున సంబద్ధమైనదని తోచునట్టి ఏదేని ఇతర పరిస్థితి దృష్ట్యా, విన్నపము చేయు వ్యక్తి అభిప్రాయములో యుక్తమగునట్టి వేతన రేట్లు;

(సి) వేతన బోర్డు నిర్ణయములో పరివర్తనలు లేక మార్పులు జరుగవలెనని విన్నపము చేయు వ్యక్తి అభిప్రాయపడినట్టివి ఏవేని ఉన్నచో అవి మరియు అందుకు గల కారణములు.

(3) కమిటీ, పైన తెలిపిన విన్నపములు ఏవేని ఉన్నచో, అట్టి విన్నపములను లెక్కలోనికి తీసికొనవలెను. వేతన బోర్డు సమక్షమున ఉంచబడిన భోగట్టాను మరియు అప్పటికి ఈ చట్టము క్రింద తాను సేకరించిన లేక తనకు అందజేయబడిన అదనపు భోగట్టాను పరిశీలించిన పిమ్మట, వేతన బోర్డు నిర్ణయమును మార్చుట ద్వారా గాని అన్యథా గాని *వర్కింగు జర్నలిస్టుల విషయమున వేతన రేట్ల నియతీకరణకై తాను సబబని తలచునట్టి సిఫారసులను కేంద్ర ప్రభుత్వమునకు చేయవలెను; మరియు అట్టి ఏదేని సిఫారసులో ఆ వేతన రేట్లు భవిష్యకాలిక ప్రభావముతో గాని గతకాలిక ప్రభావముతోగాని ఏ తేదీ నుండి అమలులోనికి రావలెనో నిర్దిష్టపరచవచ్చును.

(4) కేంద్ర ప్రభుత్వమునకు ఏవేని సిఫారసులు చేయుటలో కమిటీ *వర్కింగు జర్నలిస్టుల చట్టములోని 9వ పరిచ్ఛేదపు, ఉపపరిచ్ఛేదము (1)లో తెలుపబడిన అన్ని విషయములను దృష్టియందుంచుకొనవలెను.

(5) కమిటీ, తాను సబబని తలచినచో, ప్రాంతీయ వర్గీకరణ ప్రాతిపదికపై గాని, ఏదేని ఇతర ప్రాతిపదికపై గాని వార్తాపత్రిక స్థాపనల సముదాయములను, లేక వర్గములను వేరువేరుగా పర్యాలోచనకై తీసికొని ఆయా సముదాయములందు అట్టి ఒక్కొక్క సముదాయము లేక వర్గము విషయములో సిఫారసులు చేయవలెను.

5. (1) ఉపపరిచ్ఛేదము (2)లో గల నిబంధనలకులోబడి కమిటీ, పారిశ్రామిక వివాదముల చట్టము, 1947 క్రింద ఏర్పాటు చేయబడిన ఒక పారిశ్రామిక ట్రిబ్యునలుకు నిర్దేశించబడిన పారిశ్రామిక వివాదము యొక్క అధినిర్ణయము కొరకు అట్టి ట్రిబ్యునలు వినియోగించు అధికారములన్నింటిని లేక వాటిలో వేటినైనను వినియోగించవచ్చును, మరియు ఈ చట్టములో గల నిబంధనలకును దాని క్రింద చేయబడిన నియమములు ఏవేని ఉన్నచో అట్టి నియమములకులోబడి, తన ప్రక్రియను తానే క్రమబద్ధము చేసికొను అధికారము కలిగియుండవలెను. కమిటీ అధికారములు.

(2) కమిటీకి చేసికొనబడిన ఏవేని విన్నపములు, మరియు సాక్ష్యము రూపేణా కమిటీకి అందజేయబడిన ఏవేని దస్తావేజులు, ఆ విషయములో హితము కలిగియున్న ఎవరేని వ్యక్తి, విహిత ఫీజు చెల్లించిన మీదట తనిఖీ చేయుటకై అందుబాటులో ఉంచవలెను.

(3) పరిశీలనానుక్రమములో ఏవేని లెక్కలను లేక దస్తావేజులను పరీక్షించుట, లేక ఏ వ్యక్తి నుండి అయినను ఏవేని కథనములను పొందుట ఆవశ్యకమని కమిటీకి గోచరించినచో, కమిటీ, కేంద్ర ప్రభుత్వమునకు చెందిన (ఇందు ఇటు పిమ్మట ప్రాధికృతాధికారి అని నిర్దేశించబడిన) ఎవరేని అధికారికి ఆ విషయమున ప్రాధికారమొసగవచ్చును, మరియు ఆ ప్రాధికృతాధికారి, కమిటీ

---

*శ్రమజీవి పాత్రికేయులు

ఆదేశములు ఏవేని ఉన్నచో ఆ ఆదేశములకులోబడి అట్టి లెక్కలను లేక దస్తావేజు లను పరీక్షించవలెను, లేక ఆ వ్యక్తి యొక్క కథనములను పొందవలెను.

(4) కమిటీ ఏవైన ఆదేశములనిచ్చినచో అట్టి ఆదేశములకు లోబడి ప్రాధికృతాధికారి, ఏ అధికారములను పారిశ్రామిక వివాదముల చట్టము, 1947 లోని 11వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2) లేక (3) క్రింద ఒక పారిశ్రామిక ట్రిబ్యునలు వినియోగించవచ్చునో ఆ అధికారములన్నింటిని లేక వాటిలో వేటినైనను వినియోగించవచ్చును.

(5) భారత ఆదాయ పన్ను చట్టము, 1922 లోని 54వ పరిచ్ఛేదపు ఉప పరిచ్ఛేదము (1)లోను, లేక ఏదేని పన్ను విధింపుకు సంబంధించి తత్సమయమున అమలునందున్న ఏదేని ఇతర శాసనములోని తత్సమానమైన ఏదేని నిబంధనలోనున్న దేదియు, ఒక ప్రాధికృతాధికారి కమిటీకి పంపిన ఏదేని రిపోర్టులో నిర్దేశింపబడిన ఏవేని వివరములను వెల్లడి చేయుటకు వర్తించరాదు.

(6) తన అధికారములలో వేటినైనను వినియోగించుచు ఒక ప్రాధికృతాధికారి సేకరించిన ఏదేని సమాచారము మరియు అతడు పంపిన ఏదేని రిపోర్టు, ఈ చట్టములో ఏమియున్నప్పటికిని, గోపనీయమైనదిగా ఎంచబడవలెను, కాని, ఈ చట్టమును అమలుపరచుటకు సంబంధించిన ఏదేని విషయమును గూర్చినట్టి ఏదేని సమాచారమును, లేక రిపోర్టును కేంద్ర ప్రభుత్వమునకు, లేక న్యాయస్థానము నకు వెల్లడిచేయుటకు వర్తించరాదు.

(7) ప్రాధికృతాధికారి భారత శిక్షాస్మృతిలోని 21వ పరిచ్ఛేదము యొక్క భావపరిధిలో పబ్లికు సేవకుడుగా భావింపబడవలెను.

కమిటీ సిఫారసులను అమలుపరచుటకు కేంద్ర ప్రభుత్వ అధికారములు.

6. (1) కేంద్ర ప్రభుత్వము, కమిటీ సిఫారసులు అందిన పిమ్మట వీలైనంత త్వరలో, ఆ సిఫారసులనుబట్టి, లేక ఆ సిఫారసుల స్వభావములో ముఖ్యమైన పరివర్తనలను కలిగించవని కేంద్ర ప్రభుత్వము అభిప్రాయపడునట్టి మార్పులు ఏవేని యున్నచో, తాము సబబని తలచునట్లుగ అట్టి మార్పులకులోనై ఉత్తరువు చేయవలెను.

(2) ఉపపరిచ్ఛేదము (1)లో ఏమియున్నప్పటికిని, కేంద్ర ప్రభుత్వము, తాము సబబని తలచినచో,–

(ఎ) ఉపపరిచ్ఛేదము (1)లో నిర్దేశించబడిన స్వభావములోని మార్పులు కానట్టి మార్పులను తాము సబబని తలుచునట్లుగ సిఫారసులలో చేయవచ్చును:

అయితే, కేంద్ర ప్రభుత్వము అట్టి ఏవేని మార్పులుచేయుటకు పూర్వము తద్వారా బహుశః ప్రభావితులుకాగల వ్యక్తులందరికి విహితరీతిగా నోటీసు ఈయబడు నట్లు చేయవలెను. మరియు ఈ విషయమున ఆ వ్యక్తులు లిఖితపూర్వకముగ చేసికొనిన ఏవేని విన్నపములను లెక్కలోనికి తీసికొనవలెను; లేక

(బి) ఆ సిఫారసులను, లేక వాటిలో ఏదేని భాగమును కమిటీకి నిర్దేశించ వచ్చును; అట్టి సందర్భములో, దాని అదనపు సిఫారసులను పర్యాలోచించి కేంద్ర ప్రభుత్వము, ఆ సిఫారసులనుబట్టి లేక తాము సబబని తలచునట్లుగ, ఉపపరిచ్ఛేదము (1)లో నిర్దేశించబడిన స్వభావములోని మార్పులతో ఒక ఉత్తరువు చేయవలెను.

(3) కేంద్ర ప్రభుత్వము చేసిన ప్రతియొక ఉత్తరువు, అందుకు సంబంధించి, కమిటీచేసిన సిఫారసులతోసహా రాజపత్రములో ప్రచురింపబడవలెను. మరియు ఆ ఉత్తరువు అట్లు ప్రచురించిన తేదీన లేక భవిష్యత్కాలిక ప్రభావముతోగాని గతకాలిక ప్రభావముతో గాని ఆ ఉత్తరువులో నిర్దిష్టపరచబడునట్టి తేదీన అమలులోనికి వచ్చును.

7. 11వ పరిచ్ఛేదములో గల నిబంధనలకులోబడి కేంద్ర ప్రభుత్వము యొక్క ఏ ఉత్తరువు అమలులోనికి వచ్చిన మీదట ప్రతియొక *వర్కింగు జర్నలిస్టు, ఏ సందర్భములోను, ఆ ఉత్తరువులో నిర్దిష్టపరచబడినట్టి వేతన రేటు కంటె తక్కువ కాని రేటు చొప్పున నియామకునిచే వేతనము పొందుటకు హక్కు కలిగియుండును. *వర్కింగు జర్నలిస్టులు ఉత్తరువులో నిర్దిష్టపరచిన దాని కంటె తక్కువగాని రేటు చొప్పున వేతన రేట్లకు హక్కు కలిగియుండుట.

8. కేంద్ర ప్రభుత్వ ఆదేశము యొక్క పునర్విలోకనము వర్కింగు జర్నలిస్టుల (సవరణ) చట్టము, 1962, 15-1-1963 లగాయతు రద్దు చేయడమైనది.

9. (1) ఒక *వర్కింగు జర్నలిస్టుకు, నియామకుని నుండి ఈ చట్టము క్రింద ఏదేని డబ్బు రావలసియున్నయెడల, ఆ వర్కింగు జర్నలిస్టు తానే స్వయముగ గాని లేక అతనిచే ఈ విషయమున లిఖితపూర్వకముగ ప్రాధికారము పొందిన ఎవరేని వ్యక్తిగాని, ఆ *వర్కింగు జర్నలిస్టు మరణించిన సందర్భములో అతని కుటుంబ సభ్యుడెవరైననుగాని, వసూలుచేయు ఏదేని ఇతర పద్ధతికి భంగము కలుగకుండ, అతనికి రావలసిన డబ్బు వసూలుకొరకు రాజ్యప్రభుత్వమునకు దరఖాస్తు చేసికొనవచ్చును, మరియు అట్టి ఏదేని డబ్బు, అట్లు అతనికి రావలసి యున్నదని రాజ్యప్రభుత్వము గాని, ఈ విషయమున రాజ్యప్రభుత్వము నిర్దిష్టపరమునట్టి ప్రాధికారిగాని అభిప్రాయపడినచో వారు ఆ డబ్బుకొరకు కలెక్టరుకు ఒక ధ్రువపత్రమును జారీచేయవలెను, మరియు అది భూమి శిస్తు బకాయి అయియుండిన ఎట్లో అట్లే కలెక్టరు దానిని వసూలు చేయుటకు పూనుకొనవలెను. *వర్కింగు జర్నలిస్టులకు రావలసిన డబ్బు వసూలు.

(2) ఎవరేని *వర్కింగు జర్నలిస్టుకు అతని నియామకుని నుండి ఈ చట్టము క్రింద రావలసిన డబ్బును గూర్చి ఏదేని ప్రశ్న ఉత్పన్నమైనచో, రాజ్య ప్రభుత్వము తమంతతాముగాని, లేక తమకు దరఖాస్తు చేసికొనబడిన మీదట ఆ ప్రశ్నను పారిశ్రామిక వివాదముల చట్టము, 1947 క్రింద లేక పారిశ్రామిక వివాదముల దర్యాప్తు మరియు పరిష్కారమునకు సంబంధించినట్టి రాజ్యములో అమలునందున్నట్టి తత్సమానమైన ఏదేని శాసనము క్రింద తాను ఏర్పాటు చేసిన ఏదేని శ్రామిక న్యాయస్థానమునకు నిర్దేశించవచ్చును, మరియు అట్లు నిర్దేశింపబడిన ప్రశ్న సదరు చట్టము లేక శాసనము క్రింద న్యాయ నిర్ణయము కొరకు ఆ శ్రామిక న్యాయస్థానమునకు నిర్దేశింపబడిన విషయమైయుండిన ఎట్లో అట్లే సదరు న్యాయస్థానము విషయమున ఆ చట్టము, లేక శాసనము అమలుకలిగి యుండవలెను. 1947 లోని 14.

(3) ఏ రాజ్యప్రభుత్వము శ్రామిక న్యాయస్థానమునకు నిర్దేశము చేసినదో ఆ నిర్దేశమునకు సంబంధించి ఆ శ్రామిక న్యాయస్థానము తమ నిర్ణయమును ఆ రాజ్యప్రభుత్వమునకు పంపవలెను, మరియు రావలసినదని శ్రామిక న్యాయస్థానము నిశ్చయించిన ఏదేని డబ్బును, ఉపపరిచ్ఛేదము (1)లో నిబంధింపబడిన రీతిగా వసూలు చేయవచ్చును.

---

*శ్రమజీవి పాత్రికేయులు

కమిటీ యొక్క ఉత్తరువులు మరియు జాబులు మొదల్గైన వాటి అధిప్రమాణీకరణ.

10. ఈ చట్టము క్రింద కమిటీ జారీచేయవలసిన లేక ఈయవలసిన నోటీసులు, జాబులు, ప్రాధికారములు, ఉత్తరువులు, లేక ఇతర దస్తావేజులన్నింటిని ఆ కమిటీ ఛైర్మన్‌గాని, కార్యదర్శిగాని లేక ఈ విషయమున కమిటీ ప్రాధికార మొసగిన ఎవరేని ఇతర అధికారిగాని అధిప్రమాణీకరించవచ్చును, మరియు అట్లు అధిప్రమాణీకరించిన ఏదేని నోటీసు, జాబు, లేక ప్రాధికారము, ఉత్తరువు లేక ఇతర దస్తావేజు ఆ కమిటీచే తగురీతిగా జారీచేయబడినదిగా లేక ఈయబడినదిగా పురోభావన చేయబడవలెను.

*వర్కింగు జర్నలిస్టుల చట్టము, మొదల్గైన వాటిపై ఈ చట్టము యొక్క ప్రభావము.

11. (1) *వర్కింగు జర్నలిస్టుల చట్టము యొక్క పరిచ్ఛేదములు 8, 10, 11, 12 మరియు 13 కమిటీ విషయములో ఎట్టి ప్రభావము కలిగియుండవు.

(2) ఈ చట్టపు నిబంధనలు, ఈ చట్టము ప్రారంభమగుటకు పూర్వము చేయబడినవైనను తరువాత చేయబడినవైనను ఏదేని అవార్డు, కరారు, లేక సేవా కాంట్రాక్టులో వాటికి అననుగుణ్యముగా ఏమి ఉన్నప్పటికిని, ప్రభావము కలిగి యుండును:

అయితే, అట్టి ఏదేని అవార్డు, కరారు, సేవా కాంట్రాక్టు క్రింద గాని అన్యథా గాని *వర్కింగు జర్నలిస్టు, ఏ విషయమును గూర్చియైనను, అతడు ఈ చట్టము క్రింద హక్కుకలిగియున్న వాటి కంటె మిక్కిలి అనుకూలమైన ప్రయోజనములకు హక్కు కలిగియున్నయెడల, ఆ *వర్కింగు జర్నలిస్టు ఈ చట్టము క్రింద ఇతర విషయములను గూర్చిన ప్రయోజనములు పొందుచున్నప్పటికినీ, ఆ విషయమును గూర్చి మిక్కిలి అనుకూలమైన ప్రయోజనములనే పొందుటకు హక్కు కలిగియుండును.

(3) ఎవరేని వర్కింగు జర్నలిస్టు ఏదేని విషయమును గూర్చి ఈ చట్టము క్రింద హక్కుకలిగియున్న వాటి కంటె మిక్కిలి అనుకూలమైన హక్కులు, లేక విశేషాధికారములు అతనికి ఒసగబడుటకై తన నియామకునితో కరారు చేసికొనుట నుండి అతనిని ఈ చట్టములో నున్నదేదియు నివారించునదిగా అన్వయించబడరాదు.

ఖాళీలు మొదల్గైన వాటి వలన కమిటీ చర్యలు శాసన మాన్యతను కోల్పోకుండుట.

12. కమిటీ యొక్క ఏ కార్యముగాని, చర్యగాని దాని సభ్యుల పదవిలో ఏదేని ఖాళీ ఉన్నదను, లేక దాని ఏర్పాటులో ఏదేని లోపము ఉన్నదను కారణ మాత్రముననే శాసనమాన్యతలేనిది కారాదు.

శాస్తి.

12-ఏ. (1) 7వ పరిచ్ఛేదపు నిబంధనలను ఉల్లంఘించు నియామకుడెవరైనను రెండు వందల రూపాయల దాకా ఉండగల జుర్మానాతో శిక్షింపదగియుండును.

(2) ఉపపరిచ్ఛేదము (1) క్రింద ఏదేని అపరాధమునకు దోషస్థాపితుడై యుండి, అదే ఉపపరిచ్ఛేదము క్రింద అపరాధమునకై మరల దోషస్థాపితుడైన ఏ వ్యక్తియైనను అయిదు వందల రూపాయల దాక ఉండగల జుర్మానాతో శిక్షింపదగి యుండును.

(3) ఏదేని అపరాధము ఒక కంపెనీ చేసియుండినయెడల, ఆ అపరాధము జరిగినపుడు, ఆ కంపెనీ వ్యాపార నిర్వహణ భారమునువహించి దానికై కంపెనీకి ఉత్తరదాయియైయుండిన ప్రతియొక వ్యక్తియు మరియు ఆ కంపెనీయు, ఆ అపరాధమును చేసినట్లు భావించవలెను మరియు తదనుసారముగ చర్యలు జరుపబడి శిక్షింపబడుటకు లోనుకావలెను:

---

*శ్రమజీవి పాత్రికేయులు.

అయితే, అట్టి ఎవరేని వ్యక్తి తనకు తెలియకుండ అపరాధము జరిగినదని గాని అట్టి అపరాధ నివారణకై తగు జాగ్రత్త అంతయు తాను తీసికొన్నట్లుగాని రుజువుచేసినచో, ఈ ఉపపరిచ్ఛేదములో నున్నదేదియు అతనిని ఈ పరిచ్ఛేదము క్రింద నిబంధించినట్టి ఏ శిక్షకును పాత్రునిచేయదు.

(4) ఉపపరిచ్ఛేదము (3)లో ఏమియున్నప్పటికిని, ఈ పరిచ్ఛేదము క్రింద అపరాధము ఒక కంపెనీ చేసియుండి ఆ అపరాధము ఆ కంపెనీయొక్క ఎవరేని డైరెక్టరు, మేనేజరు, కార్యదర్శి, లేక ఇతర అధికారి సమ్మతితో లేక మౌనానుకూలతతో, జరిగినదని, లేక అతని ఏదేని ఘోరమైన నిర్లక్ష్యము వలన ఆ అపరాధము జరిగినదని రుజువైనయెడల, ఆ డైరెక్టరు, మేనేజరు, కార్యదర్శి, లేక ఇతర అధికారి కూడ అట్టి అపరాధము చేసినట్లు భావించవలెను. తదనుసారముగ చర్యలు జరుపబడి శిక్షింపబడుటకు పాత్రుడగును.

(5) ఈ పరిచ్ఛేదము నిమిత్తము—

(ఎ) "కంపెనీ" అనగా ఏదేని నిగమ నికాయము అని అర్థము. ఈ పద పరిధిలో ఫర్మ్, లేక వ్యక్తుల ఇతర అసోసియేషను చేరియుండును; మరియు

(బి) ఫర్మ్‌కు సంబంధించి "డైరెక్టరు" అనగా ఫర్మ్‌లోని భాగస్వామి అని అర్థము.

13. (1) ఈ చట్ట ప్రయోజనములను నెరవేర్చుటకు కేంద్ర ప్రభుత్వము రాజపత్రములో అధిసూచన ద్వారా నియమములను చేయవచ్చును. నియమములు చేయుటకు అధికారము.

(2) ప్రత్యేకించి, మరియు పైన తెలిపిన అధికారము యొక్క వ్యాపకతకు భంగము వాటిల్లకుండ ఈ క్రింది విషయములకై నిబంధనలు చేయవచ్చును, అవేవనగా:—

(ఎ) ఈ చట్టము క్రింద నోటీసులను ప్రచురించవలసిన రీతి;

(బి) ఈ చట్టము క్రింద తన అధికారములను వినియోగించుట ద్వారా కమిటీ అనుసరించవలసిన ప్రక్రియ;

(సి) కమిటీ తమ సభ్యులెవరికైనను ప్రత్యాయోజనము చేయదగునట్టి తమ అధికారములు మరియు కృత్యములు;

(డి) కమిటీకి అందజేయబడిన దస్తావేజుల తనిఖీకొరకు చెల్లింపవలసిన ఫీజు.

(3) ఈ చట్టము క్రింద చేసిన ప్రతి నియమమును, దానిని చేసిన పిమ్మట వీలయినంత త్వరగా, పార్లమెంటు అధివేశనములోనున్న సమయమున, మొత్తము ముప్పది దినముల కాలావధిపాటు దాని ప్రతియొక సదనము సమక్షమున ఉంచవలెను. అట్టి ముప్పది దినముల కాలావధి ఒకే అధివేశనములోగాని, రెండు లేక అంతకు మించి వరుసగా వచ్చు అధివేశనములలో గాని చేరియుండవచ్చును.

మరియు పైన చెప్పిన అధివేశనమునకు లేక వరుసగా వచ్చు అధివేశనములకు వెనువెంటనే వచ్చు అధివేశనము ముగియుటకు పూర్వమే ఆ నియమములో ఏదేని మార్పుచేయుటకు ఉభయ సదనములు అంగీకరించినచో లేక నియమమును అట్లు చేయరాదని ఉభయ సదనములు అంగీకరించినచో, అటు పిమ్మట ఆ నియమము అట్లు మార్పుచేసిన రూపములో మాత్రమే ప్రభావము కలిగియుండును, లేక సందర్భానుసారముగా ప్రభావరహితమైయుండును, అయినప్పటికిని, ఆ నియమము నందలి ఏదేని అట్టి మార్పుగాని, రద్దుగాని అంతకుపూర్వము ఆ నియమము క్రింద చేసిన దేని శాసనమాన్యతకైనను భంగము కలిగించదు.

రద్దు మరియు వ్యావృత్తి. 1960 లోని 58.

14. (రద్దు మరియు సవరణ చట్టము, 1960 యొక్క పరిచ్ఛేదము 2 మరియు అనుసూచి-I ద్వారా రద్దు చేయడమైనది.)